శ్రీ శారదా భుజఙ్గ ప్రయాతాష్టకమ్

- భావార్థముతో -



సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్,3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/

శ్రీ సరస్వతీ మంత్రము

ఋగ్వేదం 6.5.12

వాక్ శక్తి - ఉన్నత తత్త్వాలలోను, దైనందిన జీవితంలోను అదొక మహాశక్తిగా అలరారుతుంది. రేయింబవళ్ళు యీ శక్తిని వినియోగిస్తున్నాము.

ఈ వాక్ శక్తే వాక్‌దేవి " సరస్వతి " అంటూ వేదకాల పర్యంతంగా ఆరాధింపబడుతూ వచ్చింది. మనలో వాక్ శక్తిని జాగృతం చేయుమని దేవిని ప్రార్థిస్తుంది ఈ మంత్రము.

ఓం ప్రణో దేవీ సరస్వతీ
వాజేభిర్ వాజీనీవతీ ధీనామవిత్రయ వతు।। ఓం ।।

నమస్కరించే యావన్మందినీ కాపాడే సరస్వతీదేవి మనలను కాపాడుగాక! మనలోని వాక్ శక్తులను ప్రేరేపించి మనలను జాగృతం చేయుగాక!

– – –

ఇత శ్రీ సరస్వతీ మంత్రం సంపూర్ణమ్

శ్రీ శారదా భుజంగ ప్రయాతాష్టకమ్ - భావార్థముతో -

01. సువక్షోజకుంభాం సుధాపూర్ణకుంభాం
ప్రసాదావలంబాం ప్రపుణ్యావలంబామ్।
సదాస్యేందుబింబాం సదా నోష్ఠి(ష్ట)బింబాం
భజే శారదాంబామజస్రం మదా(ద)ంబామ్॥

కుంభముల వంటి చక్కని స్తనములు కలది, అమృతంతోనిండిన కుంభమును పట్టుకొన్నది, చంద్రబింబమువంటి అందమైన ముఖము కలది, వరములను ప్రసాదించు పెదవులు కలది అగు నా తల్లియైన శారదాంబను ఎల్లప్పుడు సేవించుచున్నాను.

02. కటాక్షేదయా(ర్ద్రాం)ర్ద్రీం కరేజ్ఞానముద్రాం
కలాభిర్వినిద్రాం కలాపైః సుభద్రామ్।
పురస్త్రీం వినిద్రాం పురస్తుంగభద్రాం
భజే శారదాంబామజస్రం మదా(ద)ంబామ్॥

కటాక్షమునందు దయ, చేతిలో జ్ఞానముద్ర కలిగి అరవై నాలుగు కళలలో ఆరితేరినది, ఆభరణములతో మంగళకరముగా నున్నది, పురములను రక్షించు స్త్రీయై మెలకువగా ఉండునది మరియు అధికమైన శుభములను ముందుగానే కలిగించునది అగు నా తల్లియైన శారదాంబను ఎల్లప్పుడు సేవించు చున్నాను.

03. లలామాంకఫా(పా)లాం లసద్గానలోలాం
స్వభక్తైకపాలాం యశఃశ్రీకపోలామ్।
కరే త్వక్షమాలాం (కనద్రత్నలోలాం)కనత్ ప్రత్నలోలాం
భజే శారదాంబామజస్రం మదా(ద)ంబామ్॥

తిలకం దిద్దిన నుదురు కలది, శ్రావ్యమైన గానమునందు ఆసక్తి కలది, తన భక్తులను రక్షించుటే ప్రధానంగా కలది, కీర్తికి మరియు శోభకు స్థానమైన చెంపలు కలది, చేతిలో జపమాలను పట్టుకున్నది, తళుక్కుమను రత్నమాలలను ధరించినది అగు నా తల్లియైన శారదాంబను ఎల్లప్పుడు సేవించు చున్నాను.

04. సుసీమంత వేణీం దృశా నిర్జితైణీం
రమత్కీరవాణీ నమద్వ్(ద్వ)జ్ర పాణీమ్।
సుధామంధరా(స్యాం)స్య ముదా చిన్త్యవేణీం
భజే శారదాంబామజస్రం మదా(ద)ంబామ్॥

అందమైన పాపట తీసిన జడను వేసుకొన్నది, ఆడలేళ్ళ కన్నుల కంటే సుందరమైన కన్నులు కలది, చిలక పలుకు లున్నది, ఇంద్రునిచే నమస్కరింపబడునది, అమృత మయమైన ముఖము కలది, సంతోషముతో ధ్యానించదగిన అనేక రూపములున్నది అగు నా తల్లియైన శారదాంబను ఎల్లప్పుడు సేవించు చున్నాను.

05. సుశాన్తాం సుదే(హా)హాం దృగంతే క చాన్తాం
లసత్సల్లతాంగీ మనంతామ చింత్యామ్।
స్మరేత్తాప సైః సంగ పూర్వస్థితాం తాం
(స్మృతాం తాపసైః సర్గ పూర్వస్థితాం తాం)
భజే శారదాంబామజస్రం మదా(ద)ంబామ్॥

మంచి శాంతము కలది, అందమైన దేహము కలది, మెరుపు తీగ వంటి శరీర మున్నది, అనంతమైనది, ఊహించుటకు శక్యము కానిది, సృష్టికంటే ముందుగానే ఉన్నట్లు మునులచే స్మరింపబడుచున్నది, అగు నా తల్లియైన శారదాంబను ఎల్లప్పుడు సేవించు చున్నాను.

06. కురంగే తురంగే మృగేంద్రే ఖగేంద్రే
మరాలే మదే(భే)ఖే మహోక్షేధిరూఢామ్।
మహత్యాం నవమ్యాం సదా సామరూపాం
భజే శారదాంబామజస్రం మదా(ద)ంబామ్॥

లేడిపై, గుఱ్ఱముపై, సింహముపై, గరుడునిపై, హంసపై, ఏనుగుపై, ఎద్దుపై అధిరోహించి మహానవమి రోజున సామవేదస్వరూపిణిగా ప్రకాశించు నా తల్లియైన శారదాంబను ఎల్లప్పుడు సేవించుచున్నాను.

Kiron Type Institute
కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

07. జ్వలత్కాంతివహ్నిం జగన్మోహనాంగీం
భజే మానసాంబోజ సుభ్రాంతభృంగీమ్।
నిజస్తోత్ర సంగీత నృత్య ప్రభాంగీం
భజే శారదాంబామజస్రం మదా(ద)oబామ్॥

అగ్నిజ్వాల వంటి కాంతి కలది, జగన్మోహనాంగి యైనది, భక్తుల మనస్సనే పద్మముపై తిరుగు ఆడతుమ్మెదయైనది, తన స్తోత్రములందు, సంగీతమునందు, మరియు నృత్యమునందు ఆసక్తికల నా తల్లియైన శారదాంబను ఎల్లప్పుడు సేవించు చున్నాను.

08. భవాం భో(భే)జనేత్రాజ సంపూజ్యమానాం
లసన్మందహాస ప్రభావక్త్ర చిహ్నామ్।
చల చ్చంచలాచారు తాటంక కర్ణామ్
భజే శారదాంబామజస్రం మదా(ద)oబామ్॥

శివునిచే, విష్ణువుచే మరియు బ్రహ్మచే పూజింపబడునది, ముఖంపై చిరు నవ్వుల కాంతి కలది, చంచలమైన మెరుపువలే ప్రకాశించు చెవి కమ్మలు ధరించినది అగు నా తల్లియైన శారదాంబను ఎల్లప్పుడు సేవించు చున్నాను.

– – ఇతి శ్రీ మచ్ఛంకర భగవతః కృతా
శారదా భుజంగ ప్రయాతాష్టకమ్ సంపూర్ణమ్ – –



(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి. -944 044 9650, 994 994 1430)